నమస్తే తెలంగాణ
కరీంనగర్
5 | కరీంనగర్, శనివారం 30 నవంబర్ 2024 | KARIMNAGAR

మన కరీం'నగరం'లో ఆటో షో నేడే

- సర్కస్ గ్రౌండ్ వేదికగా రెండు రోజుల ఎక్స్‌పో
- 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో నిర్వహణ • ఓకే వేదికపైకి ప్రముఖ కార్లు, ద్విచక్ర వాహనాల కంపెనీలు
- వాటితోపాటే బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు
- సందర్శకులకు ఉచిత ప్రవేశం

మీరు బైక్ లేదా కారు కొనుగోలు చేయాలనుకుంటున్నారా..? ఏ కంపెనీ, ఏ మోడల్ అయితే బాగుంటుందని ఆలోచిస్తున్నారా..? లోన్‌కు వెళ్తే ఏయే బ్యాంకులో ఎంత వడ్డీ శాతం ఉందో తెలుసుకోవాలనుకుంటున్నారా..? అయితే మీ కోసమే 'నమస్తే తెలంగాణ' చక్కని అవకాశాన్ని కల్పిస్తున్నది. ప్రముఖ కార్లు, ద్విచక్ర వాహనాల సంస్థలు, ప్రధాన బ్యాంకులను ఒకే వేదికగా మీ ముందుకు తీసుకొస్తున్నది. నేడు, రేపు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే మైదానం (సర్కస్ గ్రౌండ్)లో గ్రాండ్ ఆటో షో నిర్వహిస్తున్నది. ఉదయం 10 గంటలకు ప్రారంభమై, ఆదివారం రాత్రి ఎనిమిది గంటలకు ముగిసే ఈ ప్రదర్శనకు ఎంట్రీ ఉచితమని, వివరాలకు 9182777571, 9182777572 సెల్‌నంబర్లలో సంప్రదించాలని 'నమస్తే' యాజమాన్యం సూచించింది. ఇంకెందుకు ఆలస్యం! ఆటో షోకు విచ్చేయండి!

కరీంనగర్ కార్పొరేషన్, నవంబర్ 29 : మార్కెట్‌లోకి ఏ కొత్త మోడల్ కారు, ద్విచక్ర వాహనం వచ్చినా కరీంనగర్‌లో కనిపించాల్సిందే! నగర రోడ్లపై రయ్.. రయ్.. మంటూ దూసుకెళ్లాల్సిందే! ఎలక్ట్రిక్ వాహనాలు పరుగులు తీయాల్సిందే! కాలానుగుణంగా వస్తున్న మార్పులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వాహనాల వినియోగం పెరుగుతున్నది. వాహనం నిత్యావసరంగా మారిన నేపథ్యంలో ప్రజల్లోనూ ఆధునిక బైక్స్, కార్ల మోడల్స్‌పై ఆసక్తి కనిపిస్తున్నది. చేతిలో పూర్తి స్థాయిలో డబ్బు లేకున్నా.. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు లోన్లు ఇస్తుండడంతో రోజురోజుకూ కొనేవారి సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. కంపెనీలు తక్కువ ధరలోనే నయా మోడళ్లను అందుబాటులో ఉంచుతుండడం, ఎప్పటికప్పుడు ఆఫర్లు ప్రకటించడం కూడా కొనుగోళ్లు పెరగడానికి కారణమవుతున్నది. ఇటీవలి కాలంలో మన జిల్లాలో వాహనాల సంఖ్య భారీగా పెరిగినట్లు రవాణా శాఖ అధికారిక లెక్కలు చెబుతున్నాయి. హైదరాబాద్ తర్వాత అత్యధికంగా వాహనాలు ఇక్కడే అమ్ముడవుతున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఉన్న ఇండ్ల కంటే కూడా ద్విచక్ర వాహనాలనే ఎక్కువగా ఉన్నాయి. ప్రతి ఇంటిలోనూ రెండు, మూడు బైక్‌లు కనిపిస్తున్నాయి. గతంలో చేతిలో పూర్తి స్థాయి డబ్బులు ఉంటేనే వాహనం కొనే పరిస్థితి ఉండగా, ఇప్పుడు లోన్లు ఇస్తుండడంతో ప్రజలు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. వాహనంలో ఎన్నో సౌకర్యాలను కోరుకుంటున్నారు. ఇదే సమయంలో ఈబైక్‌లపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారు.

కరీంనగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే మైదానంలో సిద్ధమైన స్టాళ్లు

నేడు, రేపు ఆటో షో

ఔత్సాహిక కొనుగోలుదారులందరికీ అన్ని వివరాలు ఒకే వేదికపై అందించాలన్న ఉద్దేశంతో 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' గొప్ప అవకాశం కల్పిస్తున్నాయి. కరీంనగర్‌లోని జ్యోతిబా పూలే మైదానం (సర్కస్‌గ్రౌండ్) వేదికగా శని, ఆదివారాల్లో ఆటో షో నిర్వహిస్తున్నాయి. ప్రముఖ కంపెనీలకు చెందిన కార్లు, ద్విచక్ర వాహనాలు రెండు రోజుల పాటు ప్రదర్శన కోసం వస్తున్నాయి. సరికొత్త మోడళ్ల వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శించనున్నాయి. సుమారు 20కి పైగా కార్ల కంపెనీలతో పాటు బైక్ కంపెనీలు ఆటో షోలో తమ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ప్రముఖ వాహనాల సంస్థలతోపాటు రుణాలు అందించే బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు కూడా పాల్గొంటున్నాయి.

స్పాన్సర్ కంపెనీలివే..

ఆటో షోకు మెయిన్ స్పాన్సర్స్‌గా ఆదర్శ ఆటో మోటివ్స్ మారుతి సుజికి, ఎరెనా, ట్రూ వాల్యు.. స్పాన్సర్లుగా ఆదర్శ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి మారుతి సుజికి నెక్సా, కాకతీయ టయోటా, మాలిక్ కియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్, మహింద్రా మోటార్ లైన్, వల్లభ యమహా మోటార్స్, సిట్రాన్ బీజేఆర్ ఆటో మోటివ్స్, హీరా సుజికీ టూవీలర్, ఎస్ఎస్ ఎలక్ట్రికల్ ఇకో టూవీలర్స్, గ్రీన్ హోండా, ఎంజీ కార్లు, మహావీర్ ఇష్యూజి, ఫ్రైడ్ జీప్, లక్ష్మి నిస్సాన్ వ్యవహరిస్తున్నాయి.

స్ఫూర్తి నింపిన దీక్షా దివస్

అభివాదం చేస్తున్న కేటీఆర్

అల్గునూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు

మరిన్ని వార్తలు 15 ..లో

ఉమ్మడి జిల్లాలో దీక్షా దివస్ సక్సెస్ అయింది. జిల్లా కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమాలకు గులాబీ దళం పోటెత్తింది. ప్రధానంగా నాడు కేసీఆర్ అరెస్టయిన అల్గునూర్‌లో నిర్వహించిన సభకు వేలాదిగా తరలివచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని చేసిన ప్రసంగం నూతన చైతన్యానికి నాంది పలికింది. సభకు హాజరైన నాయకులు ఆనాటి విషయాలను గుర్తు తెస్తున్న ప్రతి సందర్భంలోనూ సభ నినాదాలతో మారుమోగింది.

-నమస్తే నెట్‌వర్క్

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ Telangana Today FOR LOCAL TO GLOBAL NEWS ఆటో షో కు విచ్చేస్తున్న అతిథులకు ఇవే మా సాదర స్వాగత..సుమాంజలులు..

ఆటో షో.. సరికొత్త వాహనాలకు వేదిక

కరీంనగర్ కార్పొరేషన్, నవంబర్ 29 : ఇటీవలి కాలంలో కంపెనీలు ఎప్పటికప్పుడు నయా ఫీచర్లతో వాహనాలను మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి. తక్కువ ధరలోనే నయా మోడళ్లను అందుబాటులో ఉంచుతున్నాయి. మరెన్నో ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి. ఇటు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు అతి తక్కువ వడ్డీకే లోన్లు ఇస్తున్నాయి. జీరో డౌన్ పెమెంట్ లేదా అతి తక్కువ డౌన్ పెమేంట్ చేసినా రుణాలు అందిస్తున్నాయి. అయితే వీటన్నింటి గురించి తెలుసుకోవాలంటే వినియోదారులకు ఇబ్బందే. ఆయా కంపెనీల షోరూంల చుట్టూ తిరగాల్సి వస్తుంది. దీని వల్ల సమయం వృథా అవుతుంది. కానీ, 'నమస్తే తెలంగాణ' 'తెలంగాణ టుడే' ఏర్పాటు చేస్తున్న ఆటో షోలో అన్ని కంపెనీలకు సంబంధించిన సమాచారం ఒకే వేదికపై దొరుకుతుంది. వాహనాలు కొనాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. కార్లు, బైక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల ఫీచర్ల, రాబోయే మోడళ్ల గురించి, లోన్లు, వడ్డీ రేట్ల గురించి ఒకే చోట తెలుసుకోవచ్చని, ఈ చాన్స్‌ను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

ఒకే వేదికపై కార్లు, బైక్‌ల సమస్త సమాచారం

అట్టహాసంగా హాకీ పోటీలు ప్రారంభం

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 29 : హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల హాకీ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి పది జిల్లాల నుంచి 20 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే, సీనియర్ హాకీ క్రీడాకారుడు కేఆర్ నాగరాజు నాగరాజు హాజరై క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జట్టుకు పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగ, సామాజిక వేత్త, జెన్‌స్ట్యాక్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్, పట్టణ సీఐ తిరుమల్ గౌడ్ ఉదయం పోటీలను ప్రారంభించగా, వేర్వేరు కోర్టుల్లో బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. అనంతరం సబ్బని వెంకట్ టోర్నమెంట్ నిర్వహణకు తనవంతుగా రూ.25 వేలు అందించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, హాకీ క్లబ్ జిల్లా కార్యదర్శి బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంఈవో బీ శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధనేని రవీందర్రావు, నాగార్జున సీడ్స్ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, ఎస్జీఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 7న భారీ ఉద్యోగ మేళా

కమాన్‌చౌరస్తా, నవంబర్ 29 : శాతవాహన యూనివర్సిటీలో వచ్చే నెల 7న భారీ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ తెలిపారు. ఐటీ, బ్యాంకింగ్, కోర్, నర్సింగ్, రిటేల్.. ఇలా పలు రంగాల్లో 50 సంస్థలలో ఉద్యోగాలకు 5 వేల మంది అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు ఇంటర్వ్యూలు ఉంటాయని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వివరాలు 81212 12873 లేదా 73373 73575 నంబర్లకు ఫోన్ చేసి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు.